ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మే 16, 2017,

ఇరవై ఎనిమిదవ సమావేశపు రెండవ సమాగమము, సంపుటం–1, నంబరు–1

**TUESDAY, THE 16TH DAY OF MAY, 2017,**

**TWENTY EIGHTH SESSION SECOND MEETING, VOLUME - 1, NO.1**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

వెలగపూడి,

అమరావతి – 522503.

**LEGISLATURE SECRETARIAT,**

**VELAGAPUDI,**

**AMARAVATHI - 522503.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## మంగళవారం, మే 16, 2017.

## అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---


**(1)** సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

**(2)** సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

**(3)** సభా కార్యక్రమం – ప్రకటన

**(4)** ప్రభుత్వ బిల్లులు

ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
TUESDAY, THE 16th MAY, 2017

* * *

(వందేమాతరం గీతాలాపనతో ఉ. గం.10.15 ని.లకు సభ ప్రారంభమయ్యింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

## 1.సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

MR. CHAIRMAN: Adjournment Motion given notice of by Sri Ummareddy Venkateswarlu is disallowed. Yes, Ummareddy Venkateswarlu Garu.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ( స్థానిక సంస్థలు – గుంటూరు): అధ్యక్షా, శాసనసభ మరియు శాసనపరిషత్ సమావేశాలు జరుగుతున్నందువల్ల, ఒక ప్రధానమైన అంశాన్ని మనం చర్చించాల్సిన ఆవశ్యకత ఉంది. రాష్ట్రంలో రైతాంగం కనీసం పండించిన పంటను అమ్ముకోలేని దుస్థితిలో ఉన్నారు. పంటల ధరలు విపరీతంగా పడిపోయాయి. ప్రత్యేకించి మిర్చి ధర గత సంవత్సరం సుమారు రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పలుకగా, ఈ సంవత్సరం అంటే నిన్నటి మార్కెట్ ధరలను చూసినట్లయితే సుమారు పదిహేనువందలు, వెయ్యి రూపాయల నుంచి ఎనిమిదివందల రూపాయల వరకు కూడా పడిపోయింది. అంటే అంత తక్కువ ధరకు అమ్మే దుస్థితి మిర్చి రైతులకు వచ్చింది. ఈ రోజు నుంచి గుంటూరు మార్కెట్ యార్డుని కూడా మూసివేశారు. అక్కడ మిర్చి రైతులు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.1500/-ల చొప్పున బోనస్ ఇస్తామంటున్నారు. అది సక్రమంగా అమలు కావడం లేదు. నిన్నటివరకు చూస్తే మొత్తం రూ.500 కోట్లు మాత్రమే రైతాంగానికి ఇచ్చారు. కేంద్రప్రభుత్వం రూ.5 వేల చొప్పున మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీము క్రింద మిర్చిని కొనుగోలు చేస్తామన్నారు. అసలు ఆ స్కీము అమలు కావడం లేదు. రాష్ట్రప్రభుత్వం ఏ స్కీము అమలు చేస్తుంది, లేదా రెండు స్కీములు కలిపి అమలు చేస్తుందా అనేది అర్థం కావడం లేదు. ఈ రోజు నుంచి గుంటూరు మార్కెట్ యార్డును మూసివేశారు. దాదాపు పదమూడు నుంచి పద్నాలుగు వేల టన్నులు మిర్చి అమ్మకానికి నిలువ ఉంది. దానిని ఎవరు కొంటారు, ఎప్పుడు కొంటారు అనే విషయంలో స్పష్టత లేదు.

అంతేగాక, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఇతర పంటల ధరలు చూసినట్లయితే, కిలో ఉల్లి ధర గత సంవత్సరం సుమారు రూ.22 ల నుండి రూ.24ల వరకు పలుకగా, ఈ సంవత్సరం కిలో ఉల్లిపాయలు రూపాయి, రెండు రూపాయిలకు కూడా అమ్మడం జరుగుతోంది. కందిపప్పు కనీస మద్ధతు ధర గత సంవత్సరం సుమారు రూ.8వేలు కాగా ఈ సంవత్సరం సుమారు రూ.3,800/- పలుకుతోంది. అలాగే పెసర ధర చూస్తే గత సంవత్సరం సుమారు రూ.6వేలు కాగా, ఈ సంవత్సరం సమారు రూ.4వేలు, మినుములు గత సంవత్సరం సుమారు రూ.12వేలు కాగా, ఈ సంవత్సరం సుమారు రూ. 5వేలు లేదా రూ.6వేలకు అమ్మకం జరుగుతోంది. మిర్చి పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉంది. అదేవిధంగా, పసుపు గత సంవత్సరం సుమారు రూ.7వేల వరకు అమ్మగా, ఈ సంవత్సరం దాని ధర బాగా పడిపోయింది. అలాగే బత్తాయి ధర టన్నుకి సుమారు రూ.50వేలు పలికితే ఈ సంవత్సరం సుమారు రూ. 20వేలకు పడిపోయింది. ప్రతి వస్తువు యొక్క కనీస మద్ధతు ధర బాగా పడిపోయింది. దీని మీద ప్రత్యేకంగా మనం చర్చించాలి. దీని మీద ప్రత్యేక చర్చకు అనుమతించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN: In the last Session, we had a full discussion on control of prices and problems being faced by the farmers. Any way, we are getting the Bills from Assembly as passed by the Assembly. Then we will take up at 12 o'clock. Meanwhile, papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## 2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

"A copy of the Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2014-15, as required under Section 395(1) of the Companies Act, 2013."

The House will meet at 12 o'clock for passing the Bills received from the Assembly.

(The House then adjourned at 10.21 a.m.)

మ. 12.30

(The House re-assembled at 12.33 p.m.) ( The Hon'ble Chairman in the Chair)

MR.CHAIRMAN: I have an announcement to make.

## 3.సభా కార్యక్రమం – ప్రకటన

I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the following Bills as passed by the Legislative Assembly on the 16th May, 2017 and signed by me:"

## 4.ప్రభుత్వ బిల్లులు

The Andhra Pradesh Goods and Services Tax Bill, 2017 (L.A.Bill No.17 of 2017).

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017 (L.A.Bill No.18 of 2017)."

The above Bills will be taken up now. I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh Goods and Services Tax Bill, 2017 (L.A. BILL NO.17 OF 2017).

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:
"That the Andhra Pradesh Goods and Services Tax Bill, 2017 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ప్రస్తుత బిల్లుకు సంబంధించి గౌరవ ఆర్థిక శాఖా మంత్రిగారిని వివరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Yes, the Minister for Finance shall explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, దేశవ్యాప్తంగా కూడా ఇప్పుడు ఉండేటటువంటి టాక్సేషన్ సిస్టంకు సంబంధించినంతవరకు కొన్ని రిఫార్మ్స్ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం జీఎస్టీ బిల్లును రూపొందించి దానిని మూవ్ చేయడం జరిగింది. అలాగే, ఈ బిల్లు ఏవిధంగా ఫంక్షన్ చేస్తుంది, దానివల్ల వచ్చే లాభాలు, నష్టాలు, ఆ బిల్లు ఉండవలసిన సిస్టమ్ మొదలైనవాటన్నింటికి సంబంధించి ఈ బిల్లును ఎగ్జామిన్ చేయడానికి దేశవ్యాప్తంగా ఒక ఎంపవర్ కమిటీని కేంద్రప్రభుత్వం వేయడం జరిగింది. అందులో అన్ని రాష్ట్రాల ఆర్థిక శాఖా మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈ జీఎస్టీ బిల్లును అమల్లోకి తీసుకురావడానికి ఈ ఎంపవర్ కమిటీ చాలాకాలం పనిచేసింది. ఇక చిట్టచివరగా ఈ జీఎస్టీ బిల్లు మన దేశంలో వచ్చినట్లయితే, దేశమంతటా ఒకటే టాక్సేషన్ సిస్టం ఉంటుంది. అదేవిధంగా దేశంలో సింగిల్ మార్కెట్ ఉంటుంది. వీటివలన డైవర్షన్సను అవాయిడ్ చేయడానికి మరియు ఇన్‌డైరెక్ట్ టాక్సెస్‌లో అంటే, వ్యాట్ మొదలైన వాటిల్లో ఉండే లోపాలను అధిగమించడానికి ఈ బిల్లులో తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ బిల్లును ఎటువంటి లోపాలు లేకుండా రూపొందించడం జరిగింది. భవిష్యత్తులో కొన్ని రాష్ట్రాలకు తక్షణమే ఆదాయాలు పెరగడం జరుగుతుంది. అలాగే, మరికొన్ని రాష్ట్రాలకు కొంతకాలం ఆదాయ లోటు ఏర్పడుతుంది. ఈ బిల్లు వలన ఎప్పుడైతే ఆదాయాలు పెరుగుతాయో, అప్పుడు అభివృద్ధి మీద, ఇతర ఖర్చుల మీద కూడా ఒత్తిడి పెరుగుతుంది. దానివలన మనకు దాదాపుగా ఒక శాతం నుంచి రెండు శాతం వరకు కూడా మన రాష్ట్ర జిడిపి, జిఎస్‌డిపి పెరుగుతుందని అంచనాలు వేస్తున్నాము. ఆ విధంగా ఈ బిల్లు రావడం వలన మనకు కూడా లాభసాటిగా ఉంటుంది. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తలు కానీ, అలాగే, సామాన్య మానవుడికి కూడా లాభం ఉంటుందనే ఉద్దేశ్యంతో, సామాన్య మానవుడికి కూడా ఈ బిల్లుకు సంబంధించి ఎటువంటి కన్‌ఫ్యూజన్ లేకుండా, సింగిల్ టాక్సేషన్ వచ్చినప్పుడు టాక్స్ పే చేయడానికి కూడా చాలా తేలికగా ఉంటుంది.

అలాగే, ఇండస్ట్రియలిస్టులకు సంబంధించి వారు పెట్టుబడులు పెట్టడానికి వచ్చినప్పుడు, అలాగే మేము చాలా ప్రాంతాలను సందర్శించినప్పుడు కూడా అక్కడ పారిశ్రామిక వేత్తలు చాలా మంది ఈ బిల్లుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ జీఎస్టీ బిల్లు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. కానీ, మన భారతదేశంలో మల్టిపుల్ టాక్సులు ఉండడం వల్ల ప్రజలకు చాలా కన్‌ఫ్యూజన్ ఉండేది. అదేవిధంగా, మనకుండే సిస్టం కూడా కరెక్టుగా లేదని చాలామంది అంటూ ఉండేవారు. అందుచేత ఈ జీఎస్టీ బిల్లును తీసుకువచ్చేటప్పుడు ఎంపవర్ కమిటీ అందరితో కూలంకషంగా చర్చలు జరిపారు. అందులో నేను కూడా ఉన్నాను. నా కంటే ముందు నుంచి ఇతర రాష్ట్రాల ఆర్థిక మంత్రులు కూడా ఉన్నారు. అలాగే, ఈ కమిటీలో అన్ని పార్టీలకు సంబంధించిన వారు కూడా ఉన్నారు. అందరూ కలసి ఏకగ్రీవంగా సపోర్టు చేసినటువంటి బిల్లు ఇది. ఈ బిల్లు పార్లమెంటుకు వచ్చినప్పుడు కూడా అన్ని పార్టీల వారు ఏకగ్రీవంగా సపోర్టు చేసినటువంటి బిల్లు ఇది. పార్లమెంటులో కూడా నాలుగు బిల్లులను పాస్ చేయడం జరిగింది. అక్కడ కూడా అందరూ యునానిమస్‌గానే బిల్లును పాస్ చేయడం జరిగింది. అందుచేత రాష్ట్రాల అసెంబ్లీలు అన్నీ కూడా ఈ బిల్లును పాస్ చేయాలి. అందుచేత మన రాష్ట్రంలో ఈ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసుకున్నాము. ఇక్కడ కూడా పాస్ చేయవలసిన అవసరం ఉందనే ఉద్దేశ్యంతో, ఈ బిల్లును ఇక్కడ కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా చూసినట్లయితే, ఇంచుమించు అన్ని దేశాలు కూడా ఈ జీఎస్టీ విధానాన్ని అనుసరిస్తున్నాయి. అందుచేత ఇది nothing but, a second taxation reform. మొదటగా దీనిని మనం చూసినట్లయితే, వ్యాట్ కంటే ముందు టాక్సేషన్ సిస్టం వేరేగా ఉండేది. వ్యాట్ వచ్చిన తరువాత, దీనిని కొంతవరకు రెగ్యులరైజ్ చేశాము. దానివలన కొంతవరకు బెనిఫిట్ కూడా వచ్చింది. అందుచేత ఈ వ్యాట్ స్థానంలో జీఎస్టీని తీసుకురావాలి. అలాగే, ఈ సింగిల్ టాక్సేషన్ వల్ల దేశానికి మరియు రాష్ట్రాలకు కూడా లాభం ఉంటుంది. భవిష్యత్తులో జిడిపి యొక్క గ్రోత్ రేట్లు కూడా పెరుగుతాయని ఆర్థిక నిపుణులు ఒక అంచనా వేస్తున్నారు. అందువలన దీనిని దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాజకీయ

పార్టీలు సపోర్టు చేసిన బిల్లు ఇది. దేశంలోని ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా, అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవంగా సపోర్టు చేసిన బిల్లు చరిత్రలో ఏదైనా ఉన్నదంటే, అది ప్రధానంగా ఈ జీఎస్టీ బిల్లే అధ్యక్షా. అలాగే, టాక్స్ రిఫార్మ్స్‌కు సంబంధించినటువంటి ఈ ప్రధానమైన జీఎస్టీ బిల్లును ఈ సభ ద్వారా గౌరవ సభ్యులందరూ కూడాపాస్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

మ.12.40

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈనాడు ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ బిల్లు, 2017 ప్రవేశపెట్టినందుకు మా పార్టీ తరఫున మనస్ఫూర్తిగా ఆమోదం తెలుపుతున్నాను. కానీ, ఈ సందర్భంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు దీనికి ఉన్నటువంటి వనరులు జీఎస్టీ బిల్లు ఆమోదం ద్వారా వారు వివరించారు. 1991 ఆర్థిక సంస్కరణల తరువాత జీఎస్టీ బిల్లు ఆర్థిక సంస్కరణ పరంపరలో ఇదొక మంచి సంప్రాదాయం, ఒక మంచి ఘట్టమనే నేను భావిస్తున్నాను. 1991 ఆర్థిక సంస్కరణ తరువాత వ్యాట్‌ను అమలులోకి తీసుకురావడం, ఇటీవలనే నగదు ఉపసంహరణను తీసుకురావడం ఆర్థిక సంస్కరణలలో ఒక భాగంగానే మేము భావిస్తున్నాము. దేశమంతటా ఒకే విధమైనటువంటి పన్నును ప్రవేశపెట్టడం ద్వారా వివిధ ప్రాంతాల్లో, వివిధ రకాలైన పన్నులు వసూళ్లు లేకుండా, అటు వినియోగదారుల్లో ఎటువంటి రాయితీ లేకుండా, పెట్టుబడిదారులకు కూడా వెసులుబాటు ఉండే విధంగా ఈ బిల్లును రూపొందించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల దీనిని అడాప్ట్ చేసుకున్నందుకు వాటిని కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

మన దేశంలోనేగాక ఇతర దేశాల్లో కూడా ఈ సింగిల్ ట్యాక్స్ విధానం కొనసాగుతోంది. పార్లమెంటులో ప్రధాన బిల్లును ఆమోదించడంతో పాటు, నాలుగు బిల్లులను కూడా పాస్ చేయడం జరిగింది. వాటిలో 1) ఐ.జి.ఎస్.టి. బిల్లు 2) సి.జి.ఎస్.టి. బిల్లు 3) యూనియన్ టెరిటరీస్ జి.ఎస్.టి. బిల్లు 4) కాంపన్సేషన్ టు స్టేట్స్ బిల్లులు ఉన్నాయి. ఈరోజు అసెంబ్లీలో మన రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్.జి.ఎస్.టి.) బిల్లును మనం పాస్ చేసుకోవడం జరుగుతోంది. మనం ఏదైతే "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" అని పదేపదే మాట్లాడుకుంటున్నామో దానికి కూడా ఈ బిల్లు దోహదం చేస్తుందనేది నా అభిప్రాయం. వ్యాపార రంగంలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చే వ్యాపారస్తులకు కూడా ఈ బిల్లు వెసులుబాటుగా ఉంటుందని నేను భావిస్తున్నాను. తక్కువ స్లాబ్ క్రిందకు వచ్చేవారికి ఎక్కువ పన్నులు పడతాయని లేకుండా, ఎక్కడెక్కడ కట్టాలో అనేది లేకుండా, పన్ను ఎగవేతకు మార్గం లేకుండా ఒకేసారి చేయడానికి వీలుంటుంది. ఈ బిల్లు వల్ల ప్రధానంగా రెండు ప్రధానమైన లాభాలు ఉన్నాయని నేను భావిస్తున్నాను. వ్యాపార రంగంలో పన్ను వసూళ్లు విషయంలో ఎటువంటి 9 అవాంతరం లేనటువంటి వాతావరణంలో 9 hassle free tax collection జరుగుతుందని మాకు 9 పూర్తిగా నమ్మకముంది.

అలాగే, పన్ను వసూలు అనేక చోట్ల లేకుండా ఒకే చోట జరుగుతుంది కాబట్టి, గతంలో రాష్ట్రానికి వచ్చేటటువంటి ఆదాయానికి తక్కువ వచ్చినట్లయితే compensatory provision కూడా ఉంది కాబట్టి, జీఎస్టీ కౌన్సిల్ కూర్చొని ఎక్కడెక్కడ ఏ రాష్ట్రానికి ఎంత నష్టం వస్తుంది, ఆ రాష్ట్రానికి వచ్చిన నష్టాన్ని ఏ విధంగా భర్తీ చేయాలి, నష్టపరిహారం ఏ విధంగా ఇవ్వాలనే విధానాన్ని కూడా జీఎస్టీ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టి, కౌన్సిల్ కూడా ఎప్పటికప్పుడు సమావేశమై ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది మంచి వెసూలుబాటుగానే మేము పరిగణిస్తున్నాము. కాబట్టి, జీఎస్టీ బిల్లు ద్వారా అనేక విధాలుగా అనేక రంగాల్లో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తూ ఈ బిల్లును మనస్ఫూర్తిగా మా పార్టీ ఆమోదిస్తున్నదని నేను తెలుపుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం – చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ బిల్లు ఒక రకమైన అనివార్యత అని నేను అభిప్రాయపడుతున్నాను. ఇదొక అంతర్జాతీయ అనివార్యత. ఒక మార్కెట్ కంపల్షన్, అలాగే ఒక రాజకీయ కంపల్షన్. ప్రస్తుతం మనం పెద్ద మహాప్రవాహంలో ఉన్నాము. యూనిఫైడ్ కాంపిటేటివ్ నేషనల్ మార్కెట్‌ను విజువలైజ్ చేస్తున్న సందర్భంలో ఈ ప్రవాహంలో ఉండేటప్పుడు దీని మంచి చెడుల గురించి కన్నా దీనిని తప్పనిసరిగా అందరం అంగీకరించవలసినటువంటి దశలోకి ఒకరకంగా నడవడం అని నేను అభిప్రాయపడుతున్నాను. మనం దీనిలో నుండి చాలా ఆశిస్తున్నాము. అందులో ప్రధానంగా హయ్యర్ ఎకనామిక్ గ్రోత్‌ని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. మార్కెట్ జోక్యాల్లో ఎక్కువగా హయ్యర్ ఎకనామిక్ గ్రోత్, ఎకనామిక్ యాక్టివిటీ మరింత క్రియాశీలంగా ఉండటం అనేది బహుళ పన్నుల విధానం లేకుండా పోయినందువల్ల జరుగుతుందని మనం ఆశిస్తున్నాము.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు సమర్థవంతమైన పోటీ, మార్కెట్ మాయాజాలాన్ని నివారించడం అనేవి కూడా దీనివల్ల జరుగుతాయని మనమంతా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఇందులో ఎవరూ ఆశించిన దానికంటే భిన్నంగా ఉంటుందని ఇప్పటికిప్పుడే అనవలసిన అవసరం ఏమీ లేదు. అయితే రెండు, మూడు అంశాలను కూడా నేను ప్రస్తావిస్తాను. మనది ప్రత్యక్ష పన్నులు చాలా తక్కువగా ఉండేటటువంటి దేశం. ఈ జీఎస్టీ వచ్చిన తరువాత పరోక్ష పన్నుల కంటే, ప్రత్యక్ష పన్నులు పెరగడానికి అవకాశం ఉంటుందా, లేదా అనేది ఇప్పుడే చెప్పలేము. అయితే అదే సందర్భంలో పన్నుల విధానం అనేది జస్ట్ ఫిజికల్ ఎక్సర్‌సైజ్‌గా మాత్రమే చూస్తాము కనుక పన్నులనేది విచక్షణకు సంబంధించిన అంశం. ఆర్థిక విధానాలన్నీ రాజకీయ విధానాలే, రాజకీయ విధానాలన్నీ ప్రజల జీవితం మీద ప్రభావాన్ని కలిగించేటటువంటి అంశాలే. రాజ్యాంగం రాష్ట్రాలకు అవకాశాన్ని ఎందుకు ఇచ్చింది? రాజ్యాంగం రాష్ట్రాలకు పన్నులను విధించుకునేటువంటి అవకాశం అలవోకగా లేకుండానో, అర్థం కాకుండనో ఇవ్వలేదు. ఈ దేశం బహుళ రాజకీయ వ్యవస్థ ఉండేటటువంటి దేశం. అంతేకాకుండా ఎగుడుదిగుడు అసమానతలు ఉండేటువంటి రాష్ట్రం. కాబట్టి రాష్ట్రాలు ఒక ఫెడరల్ వ్యవస్థలో తమ ప్రజల అవసరాలకి జవాబుదారీగా ఉండాలన్నట్టుగా అయితే తాము పన్నులు విధించేకునేటట్లుగా ఒక అధికారాన్ని మనం కలిగి ఉండాలి. ప్రజలకు మనం చెబుతున్నాము. మేము ఇది చేస్తాము, అది చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పుడు ఆ హామీకి అనుకూలంగా వ్యవహరించడానికి ఆర్థికంగా అవకాశాలు లేకుండా రాష్ట్రాలకు పోయినట్లుగా అయితే జవాబుదారిగా ప్రజలకు ఉండడమనేది ఎలా సాధ్యమవుతుంది? అంతేకాకుండా అన్ని రాష్ట్రాలలో ఒకే ప్రమాణాలతో, ఒకే స్థాయిలో లేనప్పుడు ఎవరికి ఉండవలసిన వెసులుబాటు వారికి తప్పనిసరిగా ఉండాలి కదా అనేటటువంటి ఉద్దేశ్యంతో రాజ్యాంగం రాష్ట్రాలన్నింటికి ఎవరికి వారు పన్నులు విధించుకునేటువంటి హక్కును ఒకరోజుకి కల్పించింది. ఇప్పుడు కూడా ఈ వ్యవహారం వచ్చిన తరువాత జరుగుతున్నటువంటి చర్చ ఏమిటి? తమిళనాడు రాష్ట్రం మొదట దీనిని వ్యతిరేకించింది. మాకు ఇది ఇబ్బందికరమని మాట్లాడింది. ఎందుకని? ఉత్పత్తి చేసేటటువంటి రాష్ట్రాలకీ, వినియోగంలో ముందు ఉండే రాష్ట్రానికి మధ్య ఘర్షణ కాకపోయినా కొంచెం తేడా ఉంది. ఎందుకంటే, ఉత్పత్తి పాయింట్‌లో కాకుండా వినియోగం పాయింట్‌లో పన్ను విధిస్తున్నందువల్ల తమిళనాడు గానీ, గుజరాత్ గానీ, మహారాష్ట్ర గానీ ఈ మూడు రాష్ట్రాలు భారతదేశంలో ఉత్పత్తి రంగంలో చాలా ముందున్నాయి. అందువల్ల వారు ఏం చెబుతున్నారంటే మేము ఉత్పత్తి చేస్తున్నచోట పన్నులు విధించే అవకాశం కోల్పోయినందువల్ల మాకు నష్టం కాదా అనేమాట అంటున్నారు. గుజరాత్, మహారాష్ట్ర అంత పెద్ద ఎత్తున కాకపోయిన, కొంచెం లోప్రొఫైల్ వాయిస్‌లోనైనా సరే ఈ ప్రశ్నని రెయిజ్ చేసిన మాట వాస్తవం. అయితే, ఈనాడు రాజకీయంగా ఏకాభిప్రాయం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుందాము.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ విటపు సుబ్రహ్మణ్యంగారూ, రాజ్యాంగ సవరణ 101 ప్రకారం తీసుకొచ్చారు కదా?

శ్రీ విటపు సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, నష్టపరిహారం ఇవ్వడమనేది ఉంది. కానీ, భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు ఒక రకంగా లేవు. ఒక రకంగా ఉండడానికి ప్రయత్నం దీని ద్వారా జరిగితే జరగవచ్చు. కానీ, ఈరోజు మిజోరం, తమిళనాడు రాష్ట్రాలు ఒకే విధంగా లేవు. కేరళ రాష్ట్రం consumeristic society, తమిళనాడు రాష్ట్రం production society అని చెప్పవచ్చు. ఈ రకమైన సొసైటీలో భిన్నత్వం ఉన్నప్పుడు సహజంగానే వారికి దీనివల్ల నష్టం వస్తుంది. కేరళ రాష్ట్రం మాకు ఇది కావాలని అడుగుతోంది. ఈ బిల్లు ఏ విధమైనటువంటి వాటితో నిమిత్తం లేకుండా తొందరగా అమలైతే బాగుంటుందని కేరళ రాష్ట్రం అనుకుంటోంది. తమిళనాడు రాష్ట్రం స్వర్గీయ జయలలితగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని వ్యతిరేకించింది. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు కూడా అటుఇటుగా చేయడమనేది జరిగింది. ఇటువంటి సమస్యలు పరిష్కరించే విధంగా ఆర్ఎన్ఆర్ (Revenue Neutrality Rate) అనే దానిని ప్రతిపాదించారు. ఇప్పటివరకు దీనిమీద విశాలమైనటువంటి రాజకీయ ఐక్యత ఉంది.

మ.12.50

నేడు భారతదేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులలో పెద్ద ఎత్తున వ్యతిరేకించే గొంతులు లేవు. అందువలన మహారాష్ట్ర , గుజరాత్, బీహార్, లేదా మరొక రాష్ట్రం కావచ్చు నేటికి దీనిని అంగీకరించే పరిస్థితులలో ఉన్న మాట వాస్తవమే. నేను ఈ సందర్భంగా చెప్పేదేమిటంటే – ఏ రాష్ట్ర ప్రభుత్వాలైతే ప్రజలకు హామీ ఇచ్చి వారికి జవాబుదారీగా ఉండేందుకు ఎన్నికైనాయో దానికనుగుణంగా ఆర్థిక విషయాలలో క్రియాశీలమైన, స్వతంత్రమైన జోక్యం చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండా పోయి, హరింపబడినట్లయితే రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రాలు ఎలా మనుగడ సాధించగలవు? కేంద్ర విధానాలను మేము పాటిస్తున్నాము, మాకేమీ సంబంధం లేదని చెబితే ఎలా? ఆ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అనుగుణమైన రాజకీయ విధానాలతో నేడు ఉన్న పరిస్థితులతో ముందుకు వెళ్లగలవా అనే ప్రశ్న బహుశః ఈ రోజు రాకపోవచ్చు కాని, ఏదో ఒక రోజు ఈ గొంతును రాష్ట్రం వినిపింపజేస్తుందేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. అంతేగాక ఈ జీఎస్టీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకుని, ఈ సమస్యలకు పరిష్కారం జీఎస్టీ కౌన్సిల్ సూచిస్తుందని మనం అభిప్రాయపడుతున్నాము. ఈ కౌన్సిల్ కూడా రాజకీయాలకు అతీతంగా ఉండదు. చిన్న రాష్ట్రాలు, పెద్ద రాష్ట్రాలు, సంపూర్ణమైన రాష్ట్రాలు, ఆర్థికపరంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, రాజకీయంగా ప్రాబల్యంగా ఉండే రాష్ట్రాలు వీటన్నిటితో కూడిన ఒకానొక కౌన్సిల్‌లో చాలా చిన్న రాష్ట్రానికి, శక్తి లేని దానికి, గొంతు లేని దానికి కూడా న్యాయం జరుగుతుందని మనం ఈ రోజు అనుకుంటే అనుకోవచ్చు కానీ, రాజకీయ పరిస్థితులను గమనంలోకి తీసుకున్నప్పుడు ఏరకంగా ఉంటుందనేది మనము ఇప్పుడు చెప్పలేము.

అధ్యక్షా, పరిహారం ఇస్తామంటున్నారు. ఎవరికి ఇస్తారు? ఎంత ఇస్తారు? ఎంత కాలం ఇస్తారు? అందరికీ ఒకే రకమైన పరిహారం సరిపోతుందా? తమిళనాడుకు బీహారు రాష్ట్రాలకు ఒకే రకమైన పరిహారం సరిపోతుందా? ఏరకంగా దీనిని చేస్తారు? ఏ సరకుల మీద ఏఏ రకమైన పన్నులను విధిస్తారు? రేపు శ్రీనగర్‌లో సమావేశం జరగబోతుంది. ఇంతకుముందే సభ్యులు శ్రీమతి పమిడి శమంతకమణి గారు చీరల మీద ఎక్కువ పన్ను వేస్తున్నారు, బంగారం మీద తక్కువ పన్ను విధిస్తున్నారని ప్రస్తావించారు. చీరలు ఎక్కువ అవసరం పడతాయి, బంగారం అంత అవసరం లేదని వారు అన్నారు. నేను అంత దూరం వరకూ వెళ్లడం లేదు. బేసిక్ విషయాల గురించే మాత్రమే మాట్లాడుతున్నాను. Economic and Political weekly లో దీని గురించి మంచి ఆర్టికల్ వచ్చింది. ఎవరైనా సరే మంత్రిగారితో సహా దానిని చదివితే మంచిది. ఇలాంటి

సందర్భాలలో జాగ్రత్తలు లేకపోతే ద్రవ్యోల్బణం వచ్చే అవకాశం ఉందనేది ఆ ఆర్టికల్‌లో వచ్చినటువంటి విషయం. అంతేకాకుండా పన్నుల వలన ధరలు నియంత్రణలోకి వస్తాయనేది కూడా వాస్తవం కాదు. ధరలు నియంత్రణలోకి రావడం, తగ్గడం అనేది మార్కెట్‌లో ఉండే సమర్థవంతమైన పోటీ. ఆ పోటీ ద్వారా ఉత్పత్తి కావాలనుకుంటే ధరలు నియంత్రణలోకి రావడం మరియు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కానీ పన్నులను పెట్టినంత మాత్రాన ధరల మీద ప్రభావం ఉంటే ఉండవచ్చు కానీ, తీవ్రమైన ప్రభావం ఉంటుందని చెప్పలేము. మేము భయపడేది ఏమిటంటే, నిజమే, ఉత్పత్తి పెరుగుతుంది. మార్కెట్ మాయాజాలం లేకుండా flawless గా నడుస్తుంది. దానిలో ఏమీ సందేహం లేదు. పెట్టుబడులు కూడా వస్తాయి. దీని వలన పెద్దఎత్తున వ్యాపారం జరుగుతుంది. ఎకనామిక్ యాక్టివిటీ కూడా చాలా క్రియాశీలంగా పెరుగుతుంది. వీటన్నిటి వల్ల పెద్ద వ్యాపారం జరిగి కార్పొరేట్ వ్యాపార సంస్థలు సులభంగా చొచ్చుకు పోవడానికి అవకాశం వచ్చి వారికి లాభాలు పెరగవచ్చు. సంపద కూడా పెరగవచ్చు. ఇవన్నీ పెరిగినందువల్ల నాకేమి వస్తుందని నేను ఒక సామాన్యుడిగా ప్రశ్నిస్తే, తప్పనిసరిగా జీఎస్టీ వలన నీకు కూడా ఇంతే లాభం ఉంటుందని చెప్పగలగాలి. ఆ మాట చెప్పలేకపోయినప్పుడు ఖచ్చితంగా దీని మీద ప్రశ్నించడం జరుగుతుంది. ఇది కేవలం పన్నుల వ్యవహారం మాత్రమే కాదు, ఒక విచక్షణకు సంబంధించిన విషయం. పెద్ద పెద్ద విలాస వస్తువులకు, ధనికులకు ఎక్కువ పన్ను ఉండాలి. సామాన్యులకు, నిత్యావసర వస్తువులకు తక్కువ పన్ను ఉండాలి. నిరుపేదలకు, అత్యవసరమైనటువంటి వాటికి అసలు పన్నులే లేకుండా చేయాలి. ఆ రకమైన విచక్షణతో ప్రజల్ని, సామాజిక అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని రాజకీయ విధానాల్లో భాగంగా ఉండే విషయమే తప్ప, దీనిని ఒక ఫిజికల్ ఎక్సర్‌సైజ్‌గా చూసినట్లయితే ఎప్పుడైనా సమస్య వస్తుందని మేము అభిప్రాయపడుతున్నాము. అందువలన ఇంప్రూవ్డ్ ఎకనామిక్ పెర్ఫార్మన్స్‌ను ఖచ్చితంగా ఆహ్వానిద్దాం. ఈ బిల్లు ద్వారా తప్పనిసరిగా సామాన్యుడికి ఉపయోగపడుతుందనే కోణంలో నుండి జాగ్రత్తగా చూసి అమలు చేయనట్లయితే ఇంత బహుళత్వం ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో, దేశంలో ఎక్కడో ఒకచోట నుండి ఈ రోజు కాకపోయినా రాబోయే రోజుల్లో అయినా సరే దీనిపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ రోజుకు ఈ రోజు ఇది అవసరమని దీనిని అంగీకరిద్దాము. అనివార్యమనేదానిని కూడా అంగీకరిద్దాము. కానీ రాబోయే రోజుల్లో దీనిని ఇలాగే అంగీకరిస్తుందా? అంగీకరించదా? అనే విషయంలో మాత్రము నాకు కొంచెం భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయని తెలియజేస్తూ ఈ బిల్లును సమర్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కత్తి నరసింహారెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – కర్నూలు, అనంతపురం, కడప): అధ్యక్షా, ప్రపంచ దేశాల్లో ఉన్న పన్నుల విధానాలను పరిగణనలోకి తీసుకుని గత పదేళ్ళుగా చేసిన కసరత్తు వలన ఈ జీఎస్టీ బిల్లును తీసుకురావడం జరిగింది. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఏడు రకాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో తొమ్మిది రకాల పన్నుల విధానాలు ఉన్నాయి. ఈ జీఎస్టీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రిగారు ఈ బిల్లు అమలులోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయని, ఇప్పుడున్న పాత పద్ధతి ప్రకారం చూస్తే 27.2శాతం పన్ను పడుతుంది, జీఎస్టీ బిల్లు అమలులోకి వస్తే అది 14 శాతానికి తగ్గుతుందని ప్రజలకు మేలు జరుగుతుందని పార్లమెంటులో ప్రకటన చేశారు. నిజంగానే జీఎస్టీ బిల్లు అమలైతే నిత్యావసర వస్తువుల ధరలన్నీ సగానికి సగం తగ్గాలి. అది ఆచరణలో పెడితే అందరం స్వాగతిస్తాము. దీనిలో ఎలాంటి అనుమానం లేదు. ఒక రాష్ట్ర శాసనసభ, శాసనపరిషత్తు జీఎస్టీ బిల్లును ఒప్పుకుంటే ఆ రాష్ట్రం బాగుండాలనే ఉద్దేశంతోనే అమలుచేయడం జరుగుతుంది. అది ఆశించడం ఎవరికైనా సహజం. కానీ, మన రాష్ట్రంలో ఈ జీఎస్టీ బిల్లును అమలుచేసేటప్పుడు మన ఆర్థిక శాఖా మంత్రిగారు మొదటి సంవత్సరం ఈ జీఎస్టీ బిల్లు వలన మన రాష్ట్రానికి రూ.2,600 కోట్లు నష్టం జరుగుతుందని ఒక ప్రకటన చేశారు. కాబట్టి, ఆ రూ.2,600 కోట్ల నష్టాన్ని మనం ఏవిధంగా పూరించాలి? 14శాతం గ్రోత్ తక్కువ ఉండే రాష్ట్రాలకే పరిహారం చెల్లిస్తారని జీఎస్టీ బిల్లులో ఉంది. ఆ విధంగా చూస్తే నిన్న

చెప్పినటువంటి వర్క్‌షాప్‌లో మన రాష్ట్ర గ్రోత్ సగటుగా 22 శాతం ఉందని అన్నారు. గ్రోత్ 14 శాతం కంటే తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ లేదు. అందువలన ఆంధ్రప్రదేశ్‌కు పరిహారం రాదు. కాబట్టి, జీఎస్టీ బిల్లు అమలు వలన మనం రూ.2,600 కోట్లు నష్టపోయే ప్రమాదం ఉంది. దానికి పరిష్కారం చూడాల్సిన ఆవశ్యకత ఉన్నది.

అధ్యక్షా, రెండవది విభజన చట్టం వలన సుమారు రూ.16,000 కోట్లు రాష్ట్రం నష్టపోయింది. అలాగే పన్నులను జనాభా నిష్పత్తి ప్రకారంగా పంచడం వలన రూ.3820 కోట్లు మన రాష్ట్రం నష్టపోయింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా కేంద్రప్రభుత్వానికి రెండుసార్లు లేఖలు వ్రాసారు. ఇంతవరకూ రూ.3820 కోట్లలో ఒక రూపాయి కూడా మన రాష్ట్రానికి రాలేదు.

మ. 1.10

విభజన చట్టంవల్ల నష్టపోయాము కాబట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువస్తున్నారు. అటువంటి పరిశ్రమలకు టాక్సు ఎగ్జంప్షన్స్ కొన్నింటికి ఇస్తున్నారు. కానీ, జీఎస్టీ బిల్లులో టాక్స్ ఎగ్జంప్షన్స్ ఇచ్చే ప్రొవిజన్ లేదు. దానివల్ల కూడా రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుంది. ఈ నష్టాన్ని కూడా మనం ఏవిధంగానైనా అధిగమించాల్సి ఉంటుంది. అలాగే, విద్య, వైద్యం, తీర్థయాత్రలకు సర్వీసు టాక్సు మినహాయింపు ఉండేది. ఎడ్యుకేషన్ సెస్ పేరుతో వచ్చినటువంటి సుమారు రూ.50,000 నుండి 60,000 కోట్లు విద్యారంగానికి, పాఠశాలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఉపయోగించుకునేవారు. కానీ, ఇప్పుడు ఆ విధంగా ఉపయోగించుకునే అంశం ఈ బిల్లులో పొందుపరచలేదు. మన దేశంలో 29 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి మా రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని చెప్పి సవరించమని జీఎస్టీ కౌన్సిల్‌కు ప్రతిపాదనలు చేసినా, కేంద్రప్రభుత్వం చేతిలో 33 శాతం ఉన్నందున అది చెల్లదు. ఓటింగ్ ఉంటుంది కాబట్టి, అన్ని రాష్ట్రాలూ ఏకమై ప్రతిపాదనలు పెట్టినా, కేంద్రప్రభుత్వం వీటో అధికారం వల్ల అది అమలులోకి వచ్చే అవకాశం ఉండదు. ఒక విధంగా చెప్పాలంటే, ఫెడరల్ స్ఫూర్తికి ఇది భిన్నంగా ఉంటుందనే అభిప్రాయం కూడా ఉన్నది. కాబట్టి, వీటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను. పన్ను విధింపులో ఒకే విధానం ఉండడమనేది అందరికీ ఉపయోగపడుతుందనే లక్ష్యంతో ఉన్నప్పటికీ, రాష్ట్ర విభజన వల్ల ఆర్థికంగా నష్టాలలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కనీసం 5 సంవత్సరాల పాటు టాక్సు ఎగ్జంప్షన్ గానీ, నేను ఇంతకుముందు మనవిచేసినట్లుగా లోటును పూడ్చుకోవడానికి ఖచ్చితంగా అవకాశం ఇవ్వాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : జీఎస్టీ కౌన్సిల్‌లో 31 మంది సభ్యులు ఉంటారు. వారిలో 2/3 మెజారిటీ ఉంటే సరిపోతుంది. When there is no majority అప్పుడు వీటో అధికారం వస్తుంది.

శ్రీ కత్తి నరసింహా రెడ్డి : అంటే అధ్యక్షా, ఏదైనా ప్రతిపాదన అప్రూవ్ కావాలంటే 75 శాతం ఉండాలి. 33 శాతం కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది. అన్ని రాష్ట్రాలూ ఒప్పుకున్నా అది 75 శాతానికి చేరదు. అందువల్ల అన్ని రాష్ట్రాలూ కలిసి ఒకే ప్రతిపాదన చేసినప్పటికీ కేంద్రప్రభుత్వం తిరస్కరిస్తే అది వీగిపోయే అవకాశం ఉంటుంది.

శ్రీ పి.వి.ఎన్. మాధవ్ (పట్టభద్రుల నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ఈ జీఎస్టీ బిల్లు దేశంలో చారిత్రాత్మక నిర్ణయం. వినియోగదారునికి పూర్తిగా ఉపయోగపడేలా, అన్ని విషయాలు తెలిసే విధంగా చేయడం కోసం ఈ జీఎస్టీ బిల్లు రావడం జరిగింది. నేరుగా మన జేబు నుండి ఖర్చయ్యేది మనకు తెలుస్తుంది. అలాగే, ఇన్‌డైరెక్ట్‌గా వెళ్లే పన్నులను కూడా వినియోగదారునికి తెలియచేయాలనే ఉద్దేశంతో ప్రపంచవ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం ఇది. భారతదేశంలో ఈ నిర్ణయం

తీసుకునే సమయంలో ఫెడరల్ స్ట్రక్చర్‌ను గౌరవిస్తూ, అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి అందులో కేరళకు చెందిన ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె.ఎం. మణి ని అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఆ కమిటీలో కూలంకషంగా చర్చించి, దీనివల్ల రాష్ట్రాలు ఏ విధంగా నష్టపోతాయనే విషయంపట్ల ఏవైనా అభ్యంతరాలు ఉండే రాష్ట్రాలకు కొంత అవకాశం ఇచ్చే విధంగా పొందుపరచి ఈ జీఎస్టీని మనముందు ప్రవేశపెట్టడం జరిగింది. దీనివల్ల దేశవ్యాప్తంగా one market, one nation, one tax అనే విధానంలోకి మనం వెళుతున్నాము.

పన్నులు ఎగవేసేవారికి ఉండే అవకాశాలను మూసివేయడమైనది. అలాగే, పన్నులు చక్కగా కట్టేవారికి కూడా compliance rating అనే కొత్త విధానాన్ని తీసుకువచ్చారు. డైరెక్ట్ ట్యాక్సెస్‌లో సరైన సమయంలో పన్ను కట్టేవారికి సన్మానం చేస్తున్నాము. అలాగే, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సులు సరైన సమయంలో కడుతూ, దేశాభివృద్ధికి తోడ్పడేవారికి compliance rating ఇవ్వడం ఎంతో ముదావహం. అలాగే, distorted economy ని తొలగించి ఆర్థిక అసమానతలు ఏవైతే ఉన్నాయో వాటిని తొలగించి unified economyని తీసుకువచ్చే విధంగా దేశమంతా ఒక తాటిపై నిలిచి, ప్రపంచ వ్యాప్తంగా అనేక పరిశ్రమలను దేశంలోకి ఆహ్వానించడం చాలా మంచి పరిణామమని నేను భావిస్తున్నాను. అదే విధంగా, దేశంలో ఒక పరిశ్రమ ఒక ప్రాంతానికి వస్తే మరొక చోటుకి వెళ్లడానికి వెసులుబాటు కల్పించే విధంగా ఈ జీఎస్టీ బిల్లును తీసుకురావడం జరిగింది. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఫెడరల్ స్ట్రక్చర్‌కు ఏ విధంగా నష్టం జరగకుండా, అనేక రకాలుగా వెసులుబాటును కల్పించడం, సెస్ వసూళ్లకు రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వడం, ఉండవలసిన గ్రోత్ కన్నా తక్కువగా ఉండి ఆ కారణంగా రాష్ట్రాలు ఆర్థికంగా నష్టపోయే సందర్భంలో 5 సంవత్సరాల వరకూ ఆ నష్టాన్ని పూరించే పనిని కేంద్రం తీసుకోవడం కూడా సంతోషించదగ్గ పరిణామం. అలాగే, 8 రాష్ట్రాలు కలిసి మాకు ఈ అభ్యంతరాలు ఉన్నాయని చెబితే వాటిని అంగీకరించేటు వంటి విషయాలను పొందుపరచడం కారణంగా ఈ జీఎస్టీ బిల్లు అనివార్యం కాదు, అవసరమని నేను మనవిచేస్తున్నాను.

ఈ జీఎస్టీ బిల్లును స్వాగతించే కారణంగా రాష్ట్రాలలో ఉండే అసమానతలు తొలగిపోతాయి. కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకంగా మ్యాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో గ్రోత్ ఉంటుంది. తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఎక్కువ పరిశ్రమలు ఉన్నాయి. మనకు తక్కువ పరిశ్రమలు వచ్చాయనేటటువంటి అసమానతలు ఈ బిల్లు వల్ల తొలగిపోతాయి. దీనివల్ల అన్ని రాష్ట్రాలకు సమానంగా వసతులు కల్పిస్తే, అన్ని పరిశ్రమలూ వచ్చే అవకాశం ఉంటుంది. ఆయా రాష్ట్రాలు వసతులు కల్పిస్తే, పరిశ్రమలు వచ్చే అవకాశం ఈ రోజు ఏర్పడింది. దీనిని మేము స్వాగతిస్తున్నాము. ఇందులో ఉండే కొన్ని అభ్యంతరాలు, అలాగే రాష్ట్రం ఏ విధంగా నష్టపోతుందనే విషయాలను, ఈ నష్టాల నుండి ఏ విధంగా బయటపడగలము అనే అంశాలను జీఎస్టీ కౌన్సిల్‌లో మన గౌరవ ఆర్థిక మంత్రిగారు కూలంకషంగా చర్చించి ఒక పరిష్కారం కల్పిస్తారని నేను ఆశిస్తున్నాను. ఈ బిల్లును మేము పూర్తిగా స్వాగతిస్తున్నాము. ఇది ఈనాడు దేశానికి కావలసిన అత్యంత అవసరమైనటువంటిది. డైరెక్ట్ ట్యాక్సేషన్‌లో కూడా అటువంటి మార్పు రావాలి. దేశమంతా income tax compliance పెరగాలి. అలాగే డైరెక్ట్ ట్యాక్సేషన్‌లో కూడా compliance పెరిగి అందరూ ముందుకు వెళ్లే విధంగా, ప్రతి వినియోగదారుడు కూడా లాభపడే విధంగా ఈ జీఎస్టీ ఉంటుందని ఆశిస్తున్నాను. ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా జీఎస్టీ కౌన్సిల్ సరిదిద్దే విధంగా ఉండాలని కోరుకుంటూ దీనిని స్వాగతిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : మాధవ్ గారూ, జీఎస్టీ కంపల్సరీ కాదన్నారు. ఫుట్ పాత్‌ల మీద చిన్న చిన్న దుకాణాలు, చిరు వ్యాపారులు ఉంటారు కదా.

శ్రీ పి.వి.ఎన్. మాధవ్: వారికి జీఎస్టీ వర్తించదు. రూ.20 లక్షలు లోపు టర్నోవర్ ఉన్నవారికి జీఎస్టీ లేదు. వారికి VAT registration compulsory. GST registration compulsory కాదు. కాబట్టి, చిన్న వ్యాపారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఆ అంశాన్ని కూడా ఈ బిల్లులో పొందుపరచారు అధ్యక్షా.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు): అధ్యక్షా, improved performance economy పేరుతో కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలలోను అమలు చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, దీనిపై నిర్మాణాత్మకమైన చర్చను చేసే సందర్భంలో, స్వతంత్రతను తీసుకునే పరిస్థితుల్లో ఏ రాష్ట్రమూ లేకపోవడం, ఏ రాజకీయ పార్టీ కూడా పూర్తిగా తన అభిప్రాయాలను చెప్పే పరిస్థితులలో లేకపోవడం గమనిస్తున్నాము. ప్రధానంగా ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు గానీ, మన రాష్ట్రం గ్రోత్ రేటు 22 శాతం గ్రోత్ రేటు సాధిస్తున్న పరిస్థితుల్లో మనం పూర్తి స్థాయిలో నష్టపోయి కేంద్రం ఇస్తున్న మార్జిన్ మీద ఆధారపడవలసిన పరిస్థితి ఉన్నది.

రెండవ విషయమేమంటే, ఇది రాజ్యాంగ స్ఫూర్తికే భంగం కలిగించే పరిస్థితి. జీఎస్టీ ద్వారా చేస్తున్న మార్కెటింగ్ వల్ల ఆయా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఎటువంటి పరిస్థితుల్లోనూ భంగం వాటిల్లదు అనే పదం కొంత డైల్యూట్ అవుతోంది. ఖచ్చితంగా ఆయా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడమే కాకుండా మార్కెటింగ్ ఎకానమీ వస్తువును కేంద్ర ప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకుని ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్పాదక రంగంలో అన్నింటికంటే ముందుండే తమిళనాడు తన రాజకీయ అస్థిరత వల్ల తన గొంతును పెంచలేకుండా ఉన్నది. అదే విధంగా మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు రెండూ కూడా కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉంటున్నాయి కాబట్టి, వారందరికీ కూడా ప్రజలలో కావచ్చు, స్థానిక మార్కెటింగ్‌లో కావచ్చు తాము నష్టపోతున్నామనే అంశం తెలుసని నేను భావిస్తున్నాను. ఇక్కడ సాధించిన ప్రగతి 22 శాతం గ్రోత్ రేటు వాస్తవమా కాదా అనేది పక్కన పెట్టినా కూడా మనకు జీఎస్టీ వల్ల కొంత సహకారం కేంద్రం నుండి రావచ్చు. ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పారు. కేంద్రం అందించవలసిన సహాయానికి మనం ఎన్నిసార్లు ఢిల్లీ చుట్టూ తిరిగినా కూడా మనం కోరుకున్నంత సహాయం రాలేదు. మనం కోరుకున్న అనివార్యమైన ప్రత్యేక హోదాను ఇప్పటికే మనం పోగొట్టుకున్నాము.

అయితే, ఈ జీఎస్టీ బిల్లుకు మేము వ్యతిరేకం కాదు కానీ, ఆయా రాష్ట్రాల ఫెడరల్ స్ఫూర్తిని పూర్తిగా ధ్వంసం చేసే పరిస్థితిలో ఉండకూడదని మా అభిప్రాయం. దీని తరువాత మరొకటి, ఇంకొకటి రాకుండా భవిష్యత్తులో అటువంటి వాటిని అరికట్టాలి. ఆయా రాష్ట్రాల స్వేచ్ఛను, స్వయం మార్కెట్‌ను పోగొట్టకుండా, మనం నిర్మించుకున్న రాజ్యాంగ సూత్రాలను, నిబంధనలను కాపాడుకోవాలి. రెండవ విషయమేమంటే, రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు వాటి మ్యానిఫెస్టోలు పక్కన పెట్టి, రాష్ట్రాభివృద్ధికి కావలసిన అంశాలు, కేంద్రం నుండి తెచ్చుకోవలసిన రాయితీల విషయంలో ఒకే మాట ఒకే బాటగా ఉండాలి. మనది కొత్తగా విభజన చెంది అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. ఈ సందర్భంలో అందరూ పొగిడినట్లుగా ఇది యూనివర్సల్ యాక్టు, దేశంలో ఒకే మార్కెట్, ఒకే పన్ను, ఒకే విధానం అని చెప్పుకుంటున్నాము. ఏదైనా వినియోగదారునికి లబ్ధి చేకూరే విధంగా చూడాలి. వ్యవసాయ రంగంలో, చేనేత రంగంలో, కార్మిక రంగంలోనైనా సరే ఏదైనా ఉత్పత్తి రంగంలో వారందరికీ కనీస న్యాయం జరిగే విధంగా ఈ జీఎస్టీ బిల్లు రూపకల్పన జరగాలని కోరుతున్నాను. రాష్ట్రాలకున్న స్వయం ప్రతిపత్తి వల్ల, రాష్ట్రాలకున్న ఫెడరల్ స్ఫూర్తి వల్ల ఆయా రాష్ట్రాలు పోటీ పడి అభివృద్ధి చెందే ఈ పరిణామ క్రమంలో ఆ ఫెడరల్ స్ఫూర్తిని కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఆ దిశగా అందరి సూచనలు, సలహాలు ఉండాలని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.10

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, వస్తు సేవల పన్ను బిల్లుపై గౌరవసభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాలన్నీ కూడా విభిన్న రూపాల్లో ఉన్నాయి. వారందరికీ కూడా నేను తమరిద్వారా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా శాసనపరిషత్తు సమావేశం జరగడం వల్ల నూతన మంత్రులు సభలో కూర్చోవడం జరిగింది. శ్రీ పి.నారాయణ గారు, శ్రీ యనమల రామకృష్ణుడు గారి తర్వాత శాసనపరిషత్తు నుంచి మంత్రిగా శ్రీ నారా లోకేష్ గారు ఎన్నికైనందుకు వారికి మరియు నూతనంగా మా జిల్లానుంచి ఎన్నికైన శ్రీ పితాని సత్యనారాయణ గారు, శ్రీ కె.యస్.జవహర్ గారికి, ఇతర నూతన మంత్రులు శ్రీ కిమిడి కళా వెంకట్రావు గారు, శ్రీ కాల్వ శ్రీనివాసులు గారు ఈ సభకు విచ్చేసినందుకు వారికి కూడా మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, కొంతమంది పాత మంత్రులు కొన్ని కొత్త శాఖలను చేపట్టారు. వారికి కూడా నా అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయాల మేరకు మంత్రులంతా చాలా చురుకుగా పనిచేస్తున్నారు. మంత్రులు ఏ నియోజకవర్గానికి చెందినప్పటికీ, జిల్లాల్లో ఉన్న ఆసుపత్రులను ఒకసారి సందర్శించి అక్కడున్న రోగులను ఎలా ఉన్నారని ఒక మంత్రిగా పలకరిస్తే, రోగులందరికీ చాలా ధైర్యంగా ఉంటుంది. ఆసుపత్రుల్లో ఉన్న రోగులను మాత్రమే కాక, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను మంత్రులు ఒకసారి ఆ పాఠశాలలకు వెళ్లి పలకరిస్తే, విద్యార్థులకు కూడా ధైర్యం వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయాల మేరకు ఉచిత విద్య మరియు ఉచిత వైద్యం పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని నేను ఒక సంఘ సేవకునిగా, ఒక శాసనపరిషత్ సభ్యునిగా తమరిద్వారా మంత్రులందరికీ విజ్ఞప్తిచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీరు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారిని మరియు భూమా అఖిలప్రియ గారి పేర్లు చెప్పడం మర్చిపోయారు. వారికి కూడా సభ తరఫున నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ప్రపంచ దేశాల్లో సుమారు 150 దేశాలు వస్తు సేవల పన్నును అమలుచేస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో చైనా తర్వాత అతి పెద్ద దేశమైన భారతదేశంలో ఇప్పటివరకూ వస్తు సేవల పన్ను అమలులో లేదు. గతంలో శ్రీ వాజ్‌పేయి గారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వస్తు సేవల పన్నును ప్రవేశపెట్టి కొంతవరకూ ఆనాడు చర్చించడం జరిగింది. మరలా, ఈ కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను ఒకటిగా చేసి, వారి అభిప్రాయాలన్నీ కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరుగుతోంది. వస్తు సేవల పన్నును అమలుచేసే రాష్ట్రాలు సిక్కిం అయినా, ఉత్తరప్రదేశ్ అయినా ఒకే ఆలోచనతో, ఒకే బలంతో ముందుకు వెళ్లే విధంగా, దానికి ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిన పరిస్థితుల్లో ఇన్ని రకాల అనుమానాలను వ్యక్తం చేయవలసినటువంటి అవసరం లేదనేది నా అభిప్రాయం. సహజంగా, కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రం దీనిని అంగీకరిస్తున్నారు. అదేవిధంగా, చైనాలో ఏముందో మనం తెలుసుకోవాలి. చైనా ప్రపంచదేశాలన్నింటినీ ఆకర్షిస్తుంది. కొంతమంది పెద్దలు చైనాను మర్చిపోయి ఆ భావజాలాన్ని పూర్తిగా స్వీకరించి కూడా ఇక్కడ దానికతీతంగా వేరే రకమైన రాజకీయ దృక్పథంతో మాట్లాడడం కోసం కొంత ప్రయత్నం చేస్తూ ఉంటారు. అది వారికి సహజమైనటువంటి ప్రక్రియ అయినప్పటికీ కూడా కొంత వాస్తవమైన దృక్పథంతో గత రెండు, మూడు సంవత్సరాలుగా దీనిపై క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరుగుతోంది. ప్రపంచదేశాల్లో ఉన్న పరిస్థితి ఏమిటి? భారతదేశం అభివృద్ధి చెందకుండా ఉండడానికి విదేశాలనుంచి వచ్చే అనేకమైనటువంటి పరిశ్రమలు ఇక్కడకు రాకుండా అనేక

రకాల పన్నులు విధించడం జరిగింది. కార్లు మొదలైన అనేక రకాల పరిశ్రమలు భారతదేశంలో నేడు ప్రవేశపెట్టడం జరుగుతోంది. విదేశాల్లో దేశమంతా ఒకే రకమైన పన్ను ఉంటే, మన దేశంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకమైన పన్ను ఉంటే, మనదేశం ఏవిధంగా అభివృద్ధి చెందుతుంది? దీనిపై అన్ని రాష్ట్రాలను కన్‌విన్స్ చేసి, అన్ని రాష్ట్రాలకు ఉపయుక్తంగా చేయడం జరుగుతోంది.

గుజరాత్ వారు దీనిని వ్యతిరేకిస్తున్నారని అంటున్నారు. శ్రీ నరేంద్ర మోడీ గారు గుజరాత్ రాష్ట్రానికి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. నేడు ఆయన మన దేశ ప్రధానమంత్రి. ప్రధానమంత్రి అయిన సందర్భంలో, ఆయన నాయకత్వంలో ఈ అంశాన్ని ముందుకు తీసుకువెళుతుంటే, గుజరాత్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల గురించి చెబుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలకు తావులేదు. దీనిని అత్యంత శ్రద్ధాసక్తులతో అన్ని రాష్ట్రాలకు ఉపయోగపడే విధంగా చేయడం జరుగుతోంది. ఏ రాష్ట్రాన్ని వేరే దృష్టితో నేడు కేంద్రం చూసే పరిస్థితి లేదు. రాష్ట్రాలకు ఇంత పర్సంటేజి పెట్టి వారు కూడా నేడు దీనిపై మాట్లాడే విధంగా పర్సంటేజితో సహా వారు అధ్యయనం చేసి, లెక్కించడం జరిగింది. ఒక సంకుచితమైన దృక్పథం వస్తు సేవల పన్ను విషయంలో ఎక్కడా లేదు. రాష్ట్రం అభివృద్ధి చెందకుండా దేశం ఏవిధంగా అభివృద్ధి చెందుతుంది? రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. వస్తు సేవల పన్ను విషయంలో రాష్ట్రాలే ప్రధానం. దేశానికి ప్రత్యేకంగా ప్రాంతాభిమానం అనేది ఉండదు. ఆ విధంగా అనుమానపడవలసిన అవసరం లేదు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. ఈ బిల్లు భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల అభివృద్ధి కోసం తీసుకున్నటువంటి నిర్ణయంగా నేను భావిస్తూ, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

DR. M.V.V.S. MURTHI (Local Bodies – Visakhapatnam): Chairman Sir, we have to fall in line with other countries in the world as some Hon'ble Members have expressed their view that the options are very limited to us. But, the State of Andhra Pradesh will be benefited in the long run because it is a consumer based society and service based society. Many goods are being consumed in the State of Andhra Pradesh and the GST itself is a consumer based tax. So, in the course of time, the State of Andhra Pradesh will be greatly benefited among the other States. But at the same time, the apprehension is that the States will be losing their freedom to levy taxes. Several States have got various other opportunities to levy tax. All the States are not equal. In some States, for example, in Kerala, tourism is more. They can levy more tax on tourism. The State of Tamil Nadu is a manufacturing State and they can levy other taxes by way of removal of the goods from that State. But in the State of Andhra Pradesh, we have mostly agriculture and service sectors and in these circumstances, the State of Andhra Pradesh will be benefited. But it is a matter of concern to all the States as some Members have expressed that they will be losing their right of tax. But we have to fall in line and ultimately, Andhra Pradesh will benefited with the introduction of GST. Thank you very much.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు ( స్థానిక సంస్థలు – విజయనగరం): అధ్యక్షా, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి, సభానాయకులకు నా నమస్కారాలను తెలియజేస్తున్నాను. వన్ నేషన్, వన్ గూడ్స్, వన్ ట్యాక్స్ విషయంలో కొన్ని సంవత్సరాల నుంచి భారతదేశంలో ఒక రాజకీయ ఏకాభిప్రాయాన్ని కూడా తీసుకువచ్చి పబ్లిక్ డొమైన్‌లో కూడా పెట్టి చర్చలు జరిపి నేడు వస్తు సేవల పన్నును తీసుకురావడం అనేది ఒక చరిత్రగా అభివర్ణించవచ్చు. డెస్టినేషన్ ప్రిన్సిపుల్‌లో వాల్యూ యాడెడ్ ట్యాక్స్‌గా పెట్టి వస్తు సేవల పన్నును ప్రవేశపెట్టడం వల్ల కన్స్యూమింగ్ స్టేట్‌తో పాటు కన్స్యూమర్‌కు కూడా ప్రయోజనం ఉంటుంది. స్లాబుల విషయంలో కూడా ఐదు రకాల స్లాబులను పెట్టారు. ఆ స్లాబులలో ఎక్కువ మందికి 5 శాతం పన్ను, మధ్య తరగతి వారికి 12 నుంచి 18 శాతం పన్ను, ఉన్నత వర్గాలకు చెందిన వారికి 28 శాతంగా పెట్టడం జరిగింది. ఏకరీతిగా ట్యాక్స్ సిస్టమ్ ఉన్నప్పటికీ, స్లాబుల మాదిరిగా పెట్టడం వల్ల భారతదేశంలో ఉన్న రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక ఏకాభిప్రాయాన్ని తీసుకుని వస్తు సేవల పన్నును తీసుకురావడం జరిగింది. దీనివల్ల

రాష్ట్రాలకు ఇంకా స్వేచ్ఛ ఉంటుంది. జి.ఎస్.టి. కౌన్సిల్‌ను కూడా ఏర్పాటుచేయడం జరిగింది కాబట్టి కొన్ని రాష్ట్రాలు కలిసి ఏదైనా చెప్పాలనుకుంటే ఆ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లడానికి అవకాశముంది. డ్యుయల్ సిస్టమ్‌ను కూడా ఇచ్చారు. డ్యుయల్ సిస్టమ్‌లో ఏదైనా రాష్ట్రంలో వస్తువులు తయారై అక్కడే కన్స్యూమ్ అయితే, పన్ను విధించడానికి ఆ రాష్ట్రానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

మ. 1.20

అలాగే CGST ఉంటుంది. వివిధ రాష్ట్రాలలో విధించే పన్నులను కామన్ మార్కెట్ కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో IGST పరిధిలోకి తీసుకువచ్చారు. అంతేగాకుండా సరుకు రవాణా చేసేటప్పుడు చెక్‌పోస్టు వద్ద తనిఖీ ఆలస్యమయ్యేది. ఉదాహరణకు విజయవాడ నుంచి ఒరిస్సాకు లారీల ద్వారా సరుకు తీసుకువెళ్తున్నప్పుడు మధ్యలో ఉన్న చెక్‌పోస్టుని దాటి వెళ్ళాలంటే ఒక్కరోజులో పూర్తయ్యేదికాదు. ఇప్పుడు చెక్‌పోస్టులన్నింటినీ తొలగించడం వల్ల సరుకు రవాణాలో జాప్యం నివారించడానికి అవకాశముంటుంది. అంతేగాకుండా ఎక్కువసార్లు పన్నులు చెల్లించే విధానాన్ని అరికట్టడంవల్ల వినియోగదారుడు అధిక ఆదాయాన్ని పొందడానికి అవకాశముంటుంది. అలాగే గ్రోత్‌రేటు కూడా ఉంటుంది. అయితే ఇందులో అవరోధాలు వచ్చినప్పుడు వాటిని అధిగమించడానికి జీ.ఎస్.టి కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడమనేది ఆహ్వానించదగ్గ పరిణామం. కాబట్టి ఈ బిల్లును అందరూ కూడా స్వాగతించాల్సిన అవసరముంది. ఈ అంశంపై మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి ( స్థానిక సంస్థలు – నెల్లూరు): అధ్యక్షా, వస్తు సేవల పన్ను (జీ.ఎస్.టి) బిల్లుమీద మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఇందాక గౌరవ సభ్యులు జగదీశ్వరరావుగారు చెప్పినట్లుగా ముఖ్యంగా రహదారి ట్రాఫిక్‌కు అడ్డంకులు లేకుండా చేయడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. ఈశాన్య రాష్ట్రాలలోనైతే లారీలను తనిఖీ చేసి వదలడానికి పది, పన్నెండు రోజుల సమయం పడుతుంది. దానివల్ల లారీలన్నీ చెక్‌పోస్టు దగ్గరే ఆగిపోతాయి. కాబట్టి అలాంటి అడ్డంకులను అధిగమించడానికి వస్తు సేవల పన్నును (జీఎస్‌టి) తీసుకురావడమనేది మంచి పరిణామం. అయితే సంవత్సరానికి ఇరవై లక్షల రూపాయల టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులందర్నీ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోమని చెప్పారు. ఇరవై లక్షల రూపాయల టర్నోవర్ అంటే 365 రోజులకు లెక్క తీసుకుంటే ఒకరోజుకు రూ.5479ల వ్యాపారం చేసుకునే చిన్న బడ్డీకొట్టుకానీ, పండ్లు, కూరగాయల దుకాణాలు నిర్వహించుకునే వారందరూ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తుంది. అదేవిధంగా రెండవ పంట పండించుకునే రైతులను కూడా జిఎస్‌టి పరిధిలోకి తీసుకువచ్చి, ఆ తరువాత మినహాయింపునిస్తామని చెప్పారు. దీనివల్ల సన్నకారు రైతులకు ఇబ్బంది అవుతుంది కాబట్టి ఒకసారి ఆలోచించి దీనిగురించి ఏమైనా సవరణ చేస్తే మంచిదని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR CHAIRMAN: Now reply by the Minister.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ GST Bill మీద గౌరవ సభ్యులందరూ మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా ప్రతిపక్షనాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు, బాలసుబ్రహ్మణ్యంగారు, నర్సింహారెడ్డిగారు, మాధవ్‌గారు, శ్రీనివాసులురెడ్డిగారు, రాము సూర్యారావుగారు, సోము వీర్రాజుగారు, మూర్తిగారు, జగదీశ్వరరావుగారు, వాకాటి నారాయణరెడ్డిగారు మాట్లాడారు. గౌరవ సభ్యులందరూ కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగానే బలపరిచారు. అయితే మరికొంతమంది సభ్యులు కానీ అనే పదాన్ని కూడా వాడడం జరిగింది. వీటన్నింటిపైన ఎప్పుడైతే కొత్త సంస్కరణలు తీసుకువస్తామో, వాటిని అన్ని కోణాలలో పరీక్షించాల్సిన అవసరముంటుంది. ఈ బిల్లువల్ల సాధారణ ప్రజలమీద భారం పడుతుందా, లాభంకానీ,

నష్టంకానీ కలుగుతుందా, లేక రాష్ట్రాలకు, కేంద్రానికి ఏమైనా నష్టం ఉంటుందా అనే అంశాలపై దాదాపు పది సంవత్సరాల పైనే విశ్లేషణ జరిగింది. ఇంచుమించు అన్ని రాష్ట్రాలు, అధికారంలో ఉండే అన్ని రాజకీయ పార్టీలు కూడా ఏదో ఒక సమయంలో దీంట్లో సభ్యులుగా ఉన్నారు. ఉదాహరణకు తమిళనాడులో డి.ఎం.కె అధికారంలో ఉన్నప్పుడూ, అన్నా డి.ఎం.కె అధికారంలో ఉన్నప్పుడూ జీ.ఎస్.టి బిల్లుమీద చర్చలు జరిగాయి. అయితే ఎవరూ ఈ బిల్లును వ్యతిరేకించలేదు. జయలలితగారి ప్రభుత్వం ఈ బిల్లును వ్యతిరేకించిందని కొంతమంది అన్నారు కానీ అన్నా డి.ఎం.కె ప్రతినిధి కూడా ఈ బిల్లుకు మద్దతిచ్చారు. అలాగే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ ఈ బిల్లుకు మద్దతివ్వడం జరిగింది.

మొట్టమొదటగా విలువ ఆధారిత పన్ను (VAT) మీద సంస్కరణలు చేశారు. ఆ తరువాత విలువ ఆధారిత పన్నును భర్తీ చేసే విధంగా వస్తు సేవల పన్ను బిల్లును తీసుకు వచ్చారు. ఇక్కడ ప్రధానంగా రెండు, మూడు అంశాలపై గౌరవసభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. మేము కూడా వాటిపై అనుమానం వ్యక్తం చేశాము. ఎందుకంటే ఇది జాతి మొత్తం ప్రయోజనానికి సంబంధించి చేసే సంస్కరణ కాబట్టి ప్రధానమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు ఆలోచించి conflict of use అనే విధానంలో కాకుండా co-operative federalism అనే విధానంలోకి జీ.ఎస్.టిని తీసుకురావాలనుకున్నారు. అయితే దీనికి అన్ని రాష్ట్రాలు, కేంద్రం అందరూకూడా సహకరించాల్సిన అవసరముంది. మొత్తానికి జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చేసే ప్రయోగం కాబట్టి, అందరూ కూడా మద్దతిచ్చాము. ఎవరికైనా నష్టం వస్తుందేమోననే అనుమానాలు వ్యక్తం చేసినప్పుడు ఒక్కొక్క అంశాన్ని వివరించారు. మొట్టమొదటిగా ఒక కమిటీ పనిచేసి ఎక్కడికక్కడ రికమండేషన్స్ చేశారు. పార్లమెంట్‌లో 122వ రాజ్యాంగ సవరణ పాసైన తరువాత జీ.ఎస్.టి కౌన్సిల్ వచ్చింది. ఇది Constitutional Statutory Body. జీ.ఎస్.టి కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గాను, అన్ని రాష్ట్రాల ఆర్థికమంత్రులు సభ్యులుగాను ఉంటారు. జీ.ఎస్.టి కౌన్సిల్‌లో నిర్ధారించిన అంశాలను అన్ని రాష్ట్రాలలోను, జాతీయస్థాయిలోను అమలుచేయాల్సిన అవసరముంది. రాజ్యాంగం జి.ఎస్.టి కౌన్సిల్‌కు పవర్‌ను ఇచ్చింది. రాజ్యాంగం ప్రకారం జీ.ఎస్.టి కౌన్సిల్ నిరంతరమూ పనిచేసి నియమాలను తయారుచేసిన తరువాత నాలుగు బిల్లులను ఇప్పటికే పార్లమెంట్‌లో పాస్ చేయడం జరిగిందనే విషయం గౌరవ సభ్యులందరికీ తెలిసిందే.

వస్తు సేవల పన్ను బిల్లును అన్ని రాష్ట్రాలవారు పాస్ చేశారు. మనంకూడా ఈరోజు పాస్ చేసుకుంటున్నాము. అయితే ఈ ఫెడరల్ స్ట్రక్చర్‌లో రాష్ట్రాలకు ఉండే ట్యాక్సేషన్ పోతుందా అనే అనుమానాలు గౌరవ సభ్యులు వ్యక్తంచేశారు. దానిగురించి కూడా అందరమూ కూలంకషంగా చర్చించాము. చర్చించని అంశాలేమీ లేవు. రాజ్యాంగం ప్రకారం ప్రత్యక్ష పన్నులకు సంబంధించి రాష్ట్రాలకు కొన్ని ట్యాక్సేషన్ పవర్స్ ఉండగా, కేంద్రానికి కూడా పరోక్ష పన్నులలో కొన్ని పవర్స్ ఉంటాయి. పరోక్ష పన్నుల విధానంలో ఉదాహరణకు సర్వీసు ట్యాక్స్ అంశాన్ని తీసుకుంటే Service tax will be levied by the Government of India and collected by the Government of India but distributed among the States and Centre. అందుచేత కేంద్ర ప్రభుత్వం వేసే పన్నులలో వారికి అధికారం ఉంటుంది. అలాగే విలువ ఆధారిత పన్నులు, వినోదపు పన్నులు వంటి అయిదారు పన్నుల విషయంలో మనకు అధికారముంటుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పరోక్షపన్నులు, రాష్ట్రప్రభుత్వ పరిధిలోని విలువ ఆధారిత పన్నులు వంటి పన్నులన్నీ విలీనమై వస్తు సేవల పన్నులు (జీ.ఎస్.టి)గా ఒకే గొడుగు కిందకు వస్తాయి. దీనివల్ల వివిధ రకాలైన పన్నుల విధానం రద్దయ్యి ఒకే పన్ను విధానం కిందకు వస్తుంది. దీనికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చింది.

మ. 1.30

అంటే ట్యాక్సేషన్ పవర్‌ని మనం కొంత కోల్పోతున్నాము. కేంద్ర ప్రభుత్వం కూడా కొంత వరకు కోల్పోతుంది. ఎవరు కోల్పోయినప్పటికీ కూడా, నేషనల్ ఇన్‌ట్రస్ట్ ఉంది కాబట్టి, మన దేశానికి, ప్రజలకు ఉపయోగకారిగా ఉంటుందనే ఉద్దేశంతో తీసుకువచ్చిన చట్టం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం కో ఆపరేటివ్ ఫెడరలిజం అనే ఫార్ములాను తీసుకువచ్చింది కాబట్టి దాని క్రింద అందరూ కో ఆపరేటివ్‌గా కూర్చొని సెటిల్ చేసిన అంశాలు ఈ రోజున ఈ బిల్లు రూపంలో రావడం జరిగింది. భవిష్యత్తులో ఏ అంశం వచ్చినా కూడా జియస్‌టి కౌన్సిల్‌కు రెఫర్ చేస్తారు. జియస్‌టి కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాల ప్రతినిధులు ఉంటారు. వారే అన్ని అంశాలను ఫైనలైజ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇక్కడుండే మరో ముఖ్యమైన అంశం ఏమంటే, మేము ఇంటర్‌స్టేట్ కౌన్సిల్ సమావేశాలకు, ఎన్‌డిసి సమావేశాలకు వెళ్లేవాళ్లం. కానీ, అన్ని సమావేశాలను చూస్తే conflict of views ఎక్కువగా వస్తాయి. అందువల్ల సెటిల్‌మెంట్ అనేది చాలా తక్కువ. So far as GST Empowered Committee is concerned, ట్యాక్సేషన్ పవర్‌కు సంబంధించినది కాబట్టి ఒకవేళ ట్యాక్సేషన్ పవర్ కొంతవరకు మనకు లేకపోయినప్పటికీ జిఎస్‌టీ కౌన్సిల్‌కే వెళుతుంది. జిఎస్‌టీ కౌన్సిల్‌లో స్టేట్స్ ఉంటాయి, రేట్లు గానీ, భవిష్యత్తులో ఏ సమస్యలు వచ్చినా కౌన్సిల్ వాళ్లే పరిష్కరిస్తారు.

కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగారు చాలా పాజిటివ్‌గా ఉన్నారు. ఆయన ఏనాడు కూడా కేంద్ర ప్రభుత్వం మాటే చెల్లాలని ఎప్పుడూ కూడా చెప్పలేదు. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా, ఏ అంశం లేవనెత్తినా సరే ఒక కాంప్రమైజ్డ్ ఫార్ములాలో కో ఆపరేటివ్ సిస్టమ్‌లో సెటిల్ చేసి వచ్చిన అంశాలే తప్ప, ఈ చట్టం conflict of views తో వచ్చిన ఔట్‌కమ్ కాదు. అంతా కూడా కో ఆపరేటివ్‌గా అనుకొని చేసినటువంటి ఎవరికీ ఏ అడ్డంకి, నష్టం లేకుండా చేసిన అంశం. అందుకే కో ఆపరేటివ్ ఫెడరలిజంలో మనకుండే పవర్స్ సెంట్రల్ గవర్నమెంట్‌కున్నా, స్టేట్ గవర్నమెంట్‌కున్నా కొంతవరకు కాంప్రమైజ్ ఫార్ములాలో చేసినది. అదేవిధంగా గౌరవసభ్యులు వీటో పవర్ గురించి చెప్పారు. కొంతవరకు ఏదైనా అంశం వస్తే, ఆ అంశం మీద ఓటింగ్ చేయాల్సి వస్తే సెంట్రల్ గవర్నమెంట్ పాల్గొనకపోతే అది మనం ఎన్ని చేసినా చెల్లదనే ఒక కాన్సెప్ట్ ఉంది. బహుశా అంతవరకూ వస్తుందని మేము అనుకోవడం లేదు. ఎందుకంటే ఈ అంశాలు మేము డిస్కస్ చేసినప్పుడు కూడా ఒక్కొక్క అంశం ఫ్లేర్ అప్ అయిన సందర్భాలున్నాయి. కానీ, అల్టిమేట్‌గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాంప్రమైజ్ ఫార్ములాలో సెటిల్ చేశాము. బహుశా భవిష్యత్తులో కూడా ఏ అంశమైనా జియస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుంది. ఎందుకంటే ఏదీ కూడా సెంట్రల్ గవర్నమెంట్ డిసైడ్ చేయదు. ఈ రోజున హౌస్ ఒపీనియన్ దీని మీద డెఫినెట్‌గా చెప్పినప్పటికీ కూడా, మెజారిటీ సభ్యులు డిఫరెంట్ ఒపీనియన్స్ చెప్పినా, గవర్నమెంట్‌కు మెజారిటీ లేకపోతే బిల్ పాసవ్వదు. అటువంటి సందర్భంలో ఏదైనా ఒపినియన్ ఉంటే జియస్‌టి కౌన్సిల్‌కు వెళుతుందే తప్ప మనం డైరెక్ట్‌గా జోక్యం చేసుకుని ప్రభావితం చేసే అవకాశం ఉండదు. అలాగే, కేంద్రంలో పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు కూడా పార్లమెంట్ ఒపీనియన్ చెప్పాలనుకున్నప్పుడు కేంద్రప్రభుత్వం ద్వారా జియస్‌టి కౌన్సిల్‌కు వివరిస్తే, కౌన్సిల్ ఒక నిర్ణయం తీసుకుని మళ్లీ రిఫర్ చేస్తారు. అందుచేత అల్టిమేట్‌గా జియస్‌టీ కౌన్సిల్ ఏదైతే ఉందో, అది కాంప్రమైజ్ ఫార్ములాలో కోఆపరేటివ్ ఫెడరల్ సిస్టమ్‌లో పనిచేస్తుంది తప్ప conflict of issues తో పని చేయదనేది ఒక అవగాహనకు వచ్చాము. ఏదేమైనప్పటికీ కూడా అటువంటి వీటో పవర్ వినియోగించాల్సి వచ్చినప్పుడు ఏంచేస్తారనేది మరలా డిస్కస్ చేయాల్సిన అవసరం ఉంది.

కాంపన్‌సేషన్ అంశానికి వస్తే కొన్ని రాష్ట్రాలకు నష్టం వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే వ్యాట్ ప్రవేశపెట్టినప్పుడు కూడా మన రాష్ట్రానికి నష్టం వచ్చింది. చాలా రాష్ట్రాలకు నష్టం వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం కాంపన్‌సేట్ చేసింది. అదే విధంగా భవిష్యత్తులో రూ.600 కోట్లు కాంపన్‌సేషన్ ఇస్తామని కూడా వారు చెబుతున్నారు. వ్యాట్ ప్రవేశ పెట్టినప్పుడు రెవెన్యూలాస్ వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం కాంపన్‌సేట్

చేసింది. ప్రస్తుతం కాంపన్‌సేషన్ ఫండ్ క్రింద అన్ని రాష్ట్రాల నుండి మరియు కేంద్ర ప్రభుత్వం వద్ద నుండి సెస్ వసూలు చేస్తారు. ఏ రాష్ట్రానికైతే నష్టం వస్తుందో ఆ రాష్ట్రానికి సెస్ నుండి కాంపన్‌సేట్ చేసేలా ఫార్ములా పెట్టుకోవడం జరిగింది. కేంద్రప్రభుత్వం మీద బైండింగ్ ఉండాలి లేకపోతే తప్పించుకోవడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చినప్పుడు, కాన్‌స్టిట్యూషన్‌లో ఒక ప్రొవిజన్ పెట్టి, అమెండ్‌మెంట్ చేసి కాంపెన్సేషన్ చెల్లించే క్లాజ్ కూడా పెట్టి 5 సంవత్సరాల వరకూ నష్టం వచ్చిన రాష్ట్రాలకు కాంపన్‌సేట్ చేయడం జరుగుతుంది. ఫండ్ మాత్రం అన్ని రాష్ట్రాల నుండి వసూలు చేసి ఏ రాష్ట్రానికి నష్టం వస్తుందో ఆ రాష్ట్రానికి చెల్లించడం జరుగుతుంది. అందుచేత ఈ సెస్‌కు సంబంధించినంత వరకూ మొత్తం అన్ని సెస్‌లు, సర్ ఛార్జీలు కూడా సబ్‌స్ట్యూట్ అయ్యాయి. ఏ సెస్ ఉండాలనేది మళ్లీ జియస్‌టి కౌన్సిలే నిర్ణయిస్తుంది కాబట్టి అల్టిమేట్‌గా ఒకే ఒక సెస్‌ను మాత్రమే నిర్ణయించాము. ఆ మేరకు కాంపన్‌సేషన్ సెస్ అనేది కలెక్ట్ చేస్తారు. టాప్ స్లాబు 28 శాతం. అది కూడా అత్యంత ఖరీదైన కార్లు, పొగాకు, బొగ్గు వంటి నాలుగు కమోడిటీస్ మీద మాత్రమే చేస్తారు, మిగతావి రావు. ఆ విధంగా కాంపన్‌సేషన్ వస్తుంది.

కాంపన్‌సేషన్ ఎలా వస్తుందని గౌరవ సభ్యులు ఒక ప్రశ్న అడిగారు. ప్రస్తుతం మనకు ఆదాయం ఎంతైతే ఉందో, ఆ ఆదాయం తగ్గినట్లయితే 2015-16వ సంవత్సరంను ఆధారంగా తీసుకుని దానిలో రెవెన్యూ గ్రోత్ 14 శాతం కంటే తక్కువ ఉంటే ఆ రాష్ట్రాలకు కాంపన్‌సేషన్ వస్తుంది. గ్రోత్ 14 శాతం కంటే ఎక్కువగా ఉంటే ఆ రాష్ట్రాలకు రాదు. మన రాష్ట్రానికి వస్తుందా, రాదా అంటే మనం క్యాలిక్యులేట్ చేసుకోవాలి. నోషనల్‌గా, టెన్‌టేటివ్‌గా మనకు రూ.2,600 కోట్ల వరకూ లాస్ వస్తుందని అనుకున్నాము. అయితే, మనకు లాస్ వస్తే కాంపన్‌సేషన్ ఫండ్ నుండి మనకు పరిహారం వస్తుంది. అక్కడ రాష్ట్రానికి ఏమీ నష్టం లేదు. మనకు లాస్ ఏమీ ఉండదు. ఒక వేళ లాస్ లేకపోయినట్లయితే, గ్రోత్ రేట్ 14 శాతం కంటే ఎక్కువగా రెవెన్యూస్ ఉంటే మనకు లాస్ ఉండదు. అందుచేత, లాస్ ఉంటే మనకు కాంపెన్సేషన్ వస్తుందే తప్ప, లాస్ లేకపోతే రాదు. లాస్ అంటే, 2015-2016 ని బేస్ ఇయర్‌గా తీసుకుని క్యాలిక్యులేట్ చేశారు, అది రీజనబుల్‌గానే క్యాలిక్యులేట్ చేశారు. అందువల్ల, రెవిన్యూ పరంగా లాస్ వస్తుందా, రాదా అన్నది ఇప్పటికిప్పుడే మనం చెప్పలేం గానీ, ఒకసారి లాస్ రావచ్చు, ఒకసారి లాస్ రాకపోవచ్చు. లాస్ వస్తే, కాంపన్సేషన్ ఫండ్ నుండి పరిహారం వస్తుంది, లాస్ లేకపోతే మన రెవిన్యూస్ మనకు ఉంటాయి. కాబట్టి, ఇక్కడ గౌరవ సభ్యులు చూడవలసిందేమంటే – లాంగ్‌రన్‌లో స్కేల్ ఎలా ఉంటుందనేది చూసుకోవాలి. ఒకసారి జియస్‌టి అమలైతే ఐదు సంవత్సరాల పాటు ఇబ్బంది ఉన్నప్పటికీ కూడా, దీర్ఘకాలంలో ప్రస్తుతం లాస్ అవుతున్న రాష్ట్రాలకు లాభం చేకూరుతుంది. నష్టం లేని రాష్ట్రాలకు కూడా వారి రెవెన్యూ గ్రోత్ పెరుగుతుంది. రెవెన్యూగ్రోత్ పెరగడం వలన ఆ రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుంది.

అదే విధంగా సాధారణ మానవుడికి ఈ జియస్‌టి ప్రవేశ పెట్టడం వలన వచ్చే లాభం ఏమిటని గౌరవ సభ్యులు అడిగారు. ఒకటేమంటే మల్టిపుల్ ట్యాక్సేషన్ విధానంలో కొంత ఇబ్బందికర ప్రాసెస్ ఉండేది. ట్రాన్సపరెన్సీ ఉండేది కాదు, ఎవేషన్ ఎక్కువగా ఉండి, ట్యాక్స్ వసూలు అయ్యేది కాదు. అందుచేత మల్టిపుల్ ట్యాక్సేషన్ వల్ల ఇబ్బంది పడేవారు. దీనివల్ల మనకు పన్నుల రూపేణా రావాల్సినటువంటి ఆదాయం రాకుండా, ప్రభుత్వ ఆదాయం తగ్గడానికి అవకాశం ఉండేది. ప్రభుత్వ ఆదాయం పెరిగితేనే ప్రజలకు లాభం. ఎందుకంటే అభివృద్ధి కొరకు, వెల్ఫేర్ కొరకు ఖర్చు చేయవచ్చు. ఉదాహరణకు మనకు రూ.10/- ఆదాయం వస్తే రూ.10/- పంచవలసి ఉంటుంది. రూ.20/- ఆదాయం వస్తే రూ.20/- పంచవలసి ఉంటుంది. రూ.10/-కి, రూ.20/-కి రూ.20/- నష్టం వస్తుందని అనుకుంటే వినియోగదారుడుకి లాభం ఏమిటి అంటే ఇన్‌ఫ్లేషన్ తగ్గుతుంది. ఇక్కడ కొందరు క్రిటిక్స్ ఉంటారు. ఇక్కడ గౌరవ సభ్యులు చాలా మంది ఉన్నారు. శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు ఒక క్రిటిక్. ఔను అంటూనే

కానీ.. అంటారు. అలాంటి విమర్శకులు ప్రతీచోట ఉంటారు. కొంతమంది ద్రవ్యోల్బణం పెరుగుతుందంటారు, మరికొంతమంది ద్రవ్యోల్బణం తగ్గుతుందంటారు. కానీ, ప్రాక్టీస్‌లో ఏం జరుగుతుందో చూడాలి. ఓవరాల్ ఎస్టిమేషన్ ప్రకారం మాత్రం ధరలు అదుపులోకి వస్తాయని అనుకుంటున్నాము. అదేవిధంగా రెవెన్యూ పెరిగి, ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రభుత్వంకు ఆదాయం వస్తే ఖర్చు కూడా పెరుగుతుంది. ఖర్చు పెరిగినప్పుడు సబ్సిడీలు ఇవ్వడానికి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడానికి, సాధారణ మానవుడికి లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుంది. ఓవరాల్‌గా స్టేట్ డెవలప్ అవ్వడానికి అవకాశం ఉంటుంది.

అదేవిధంగా జి.డి.పి. గ్రోత్ రేటు చూస్తే, 1 శాతం నుండి 2 శాతంకు పెరుగుతుందని ఆశిస్తున్నారు. అందుచేత మన రాష్ట్రంలో కూడా 11.16 ఉంటే మేము ఆశించేది ప్రతీ సంవత్సరం 12 నుండి 15 శాతం వరకూ ఉండాలనుకుంటున్నాము. ఒకవేళ జి.యస్.డి.పి. వలన మళ్లీ 2 శాతం పెరిగితే ఇది కూడా యాడ్ అవుతుంది. ఓవరాల్ గ్రోత్ రేటు, ఎకానమీ పెరిగినప్పుడు నేచురల్‌గా పేదరికం తగ్గుతుంది, అసమానతలు తగ్గుతాయి, ఇన్‌క్లూజివ్ గ్రోత్ వస్తుంది.

మ. 1.40

ఎక్స్‌పెండిచర్ ఎక్కువగా పెంచుకోవాలనుకున్నప్పుడు ట్యాక్సేషన్ తక్కువగా ఉండి వృద్ధిరేటు బాగా పెరిగినప్పుడు తద్వారా వచ్చే ఆదాయం వల్ల ప్రజలకు మనం సహాయం చేయడానికి అవకాశముంటుంది. అప్పుడు సామాన్య ప్రజానీకం కూడా లబ్ధి పొంది మొత్తం రాష్ట్రమంతటికీ లబ్ధి చేకూరడానికి అవకాశముంటుంది. ఈ బిల్లు వల్ల మనకు అనేక రకాల ప్రయోజనాలున్నాయి. సభ్యులందరూ కూడా ఈ బిల్లుకు మద్ధతు ఇచ్చినందుకు చాలా సంతోషం. అక్కడక్కడ కొన్ని అవాంతరాలు ఉంటాయి. The GST Council is a continuous body. ఎప్పుడు ఏ ఇష్యూ వచ్చినా కూడా ఏ ప్రభుత్వమైనా జి.ఎస్.టి. కౌన్సిల్ దృష్టికి తీసుకురావడానికి అవకాశం ఉంది. దానిని చర్చించిన తరువాత ఫైనల్‌గా చట్ట రూపంలో అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటి అవకాశాలు ఈ బిల్లులో ఉన్నాయి. సభ్యులు శ్రీ నారాయణ రెడ్డి గారు కూడా ఒక ఇష్యూ చెప్పారు. దానిని కూడా వివరంగా పరిశీలిస్తాము. సభ్యులు చెప్పిన మిగతా విషయాలన్నీ కూడా రొటీన్‌గా జరుగుతాయి. అవన్నీ కూడా చెబుతాము. సభ్యులందరికీ కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏవైతే పన్నుల ఉపసంహరణ అవుతాయో, వాటన్నింటికి ఇప్పటి వరకు వేరే విధమైన సెస్‌లు, సర్‌ఛార్జ్‌లు వేశారు. అవన్నీ కూడా ఉపసంహరణ అయిపోయాయి. ఎటువంటి సెస్‌లు వేయాలనే విషయంలో తుది నిర్ణయాన్ని తీసుకునే అధికారం జి.ఎస్.టి. కౌన్సిల్‌కే ఉంది. అందుచేత ఇప్పుడు కాంపన్సేషన్స్ ఇస్తున్నారు. దీనిని కొన్ని సందర్భాలలో ప్రభుత్వం నుంచి మేము కూడా వ్యతిరేకించాము. But, ultimately the G.S.T. Council has taken a decision which is to be implemented by every State. అందువల్ల ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా తమరిద్వారా గౌరవసభ్యుల్ని కోరుతున్నాను.

అదేవిధంగా, గౌరవ సభ్యులు సుబ్రమణ్యం గారు చెప్పినట్లు కెనడా మాదిరి మనది కూడా వస్తువులను వినియోగించుకునే రాష్ట్రం. దీనిని బట్టి చూస్తే వస్తువులను వినియోగించుకునే రాష్ట్రాలకే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. అందరికీ ఉండే ఆలోచన కూడా అదే. మాన్యుఫాక్చరింగ్ స్టేట్‌లు ఏవైతే ఉన్నాయో, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్ లాంటి నాలుగైదు రాష్ట్రాలకు ఈ బిల్లువల్ల నష్టం వస్తుంది. అందువల్ల ఆ రాష్ట్రాలు ఒక శాతం ఎక్కువ పన్ను విధించుకోవడానికి కౌన్సిల్‌లో మరియు బయట కూడా డిమాండ్ చేశాయి. పార్లమెంటులో కొన్ని పార్టీలు వ్యతిరేకించినప్పటికీ అల్టిమేట్‌గా ఎవరికీ డీవియేషన్

లేకుండా దేశం మొత్తం ఏకరీతిగా ట్యాక్సేషన్ ఉండాలని పార్లమెంటు నిర్ణయం తీసుకుంది. ఆవిధంగానే మనం అమలు చేస్తాం.

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Goods and Services Tax Bill, 2017 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

CLAUSES 2 to 174, SCHEDULES, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 174, Schedules, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 174, Schedules, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to174, Schedules, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.CHAIRMAN: I shall now request the Minister for Finance to move the motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:
"That the Andhra Pradesh Goods and Services Tax Bill, 2017 be passed".
MR.CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Goods and Services Tax Bill, 2017 be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was unanimously Passed.

MR.CHAIRMAN: I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017 (L.A. BILL NO.18 OF 2017).

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:
"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now, the Minister shall explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ విభాగంలో పి.వి సింధు సిల్వర్ మెడల్ గెలుచుకున్న సందర్భంలో ఆమెకు గ్రూప్-1 జాబ్ ఇవ్వాలని మన రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో ఎవరైనా స్పోర్ట్స్‌మెన్ లేదా స్పోర్ట్స్ వుమెన్ ఆ స్టేజ్ వరకు వెళ్లి ఉత్తమ ప్రతిభ కనపరిస్తే వాళ్లకు అవార్డు రూపంలో గ్రూప్-1 సర్వీసెస్ జాబ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

తీసుకుంది. ఈ విధంగా వారికి గ్రూప్-1 సర్వీసెస్‌లో జాబ్ ఇవ్వాలంటే చట్టాన్ని సవరించాల్సి ఉంది. So, I came before the House to get the Bill passed.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, పి.వి. సింధుగారికి జాబ్ ఇవ్వాలనుకోవడం నూటికి నూరు పాళ్లు కరెక్ట్. అయితే, సింధుగారికి మాత్రమే ఈ రాయితీ వర్తించేట్లు చట్టం చేస్తున్నారా లేదా భవిష్యత్తులో ఎవరికైనా వర్తించేట్లు చేస్తున్నారా తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, భవిష్యత్తులో ఎవరికైనా వర్తించేట్లు ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది. బాల సుబ్రహ్మణ్యం గారు గెలిచినా వారికి కూడా ఇస్తాము.

MR. CHAIRMAN: Law can be stitched like a coat. You can cut according to the coat size. Now the question is:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.CHAIRMAN: I shall now request the Minister for Finance to move the motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017 be passed".
MR.CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2017 be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was unanimously Passed.

అందరికీ వందనాలు, అజెండా పూర్తి చేశాము. క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. ఆర్థిక మంత్రి గారి సమాధానం సంతృప్తికరంగా ఉంది. సభ్యులు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు. జాతీయగీతాలాపనతో సభను ముగించుకుందాం.

Now, with the consent of the House, I adjourn the House *sine die.*

(The House then adjourned at 1.47 p.m. *sine die*.)